# NTR VIDYONNATHI - 2017

Question Papers with Final Keys

Telugu Medium SET - 2 (After noon)

1. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించిన సంవత్సరం?

   (ఎ) 2005 ఫిబ్రవరి 2 (బి) 2006 ఫిబ్రవరి 2 (సి) 2007 ఫిబ్రవరి 2 (డి) 2008 ఫిబ్రవరి 2

2. క్రింది వాటిలో ప్రత్యక్ష పన్నులను గుర్తించుము:

   (ఎ) ఆదాయపు పన్ను, కస్టమ్స్ సుంకాలు

   (బి) ఆదాయపు పన్నులు, కార్పోరేట్ పన్నులు

   (సి) కార్పోరేట్ పన్నులు, అమ్మకపు పన్ను

   (డి) ఆదాయపు పన్ను, ఎక్సైజ్ సుంకాలు

3. ప్రధానమంత్రి ఫసల్ భీమాయోజన పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?

   (ఎ) 2016 మార్చి 20 (బి) 2016 మార్చి 22 (సి) 2016 మార్చి 24 (డి) 2016 మార్చి 28

4. మానవ అభివృద్ధి సూచకను అభివృద్ధిపరచినది?

   (ఎ) ఎఫ్.ఏ.ఓ. (బి) డబ్ల్యు.టి.ఓ (సి) యు.ఎన్.డి.పి (డి) డబ్ల్యు.హెచ్.ఓ

5. ఏ పంచవర్ష ప్రణాళిక భారీ పరిశ్రమలకు ప్రాధాన్యత యిచ్చినది?

   (ఎ) 2వ ప్రణాళిక (బి) 3వ ప్రణాళిక (సి) 4వ ప్రణాళిక (డి) 5వ ప్రణాళిక

6. హరిత విప్లవం యొక్క ముఖ్య లక్ష్యం

   (ఎ) వాణిజ్య పంట సాగు

   (బి) ప్రణాళికాబద్ధమైన ఆహార ధాన్యాల ఎగుమతి

   (బి) భూమి పంపిణీ ద్వారా ఎక్కువ ఉత్పత్తి సాధించడం

   (డి) అధిక దిగుబడి వంగడాల ద్వారా ఎక్కువ ఆహార ధాన్యాల ఉత్పత్తి

7. 11వ పంచవర్ష ప్రణాళిక సాధించిన వృద్ధిరేటు

   (ఎ) 7.8శాతం (బి) 8.3శాతం (సి) 8.9శాతం (డి) 7.2శాతం

8. ఎప్పటికి భారతదేశంలో ప్రారంభించిన ఆర్థిక సంస్కరణలు 25ఏళ్ళు పూర్తి చేసుకున్నాయి?

   (ఎ) 2016 అక్టోబర్ 24 (బి) 2016 జూన్ 24 (సి) 2015 జులై 24 (డి) 2016 జులై 24

9. 1956 పారిశ్రామిక తీర్మానం ప్రకారం జాబితా-ఎలో ఉన్న పరిశ్రమల సంఖ్య

   (ఎ) 12 (బి) 13 (సి) 15 (డి) 17

10. ఇస్రో ఒకేసారి 104 ఉపగ్రహాలను శ్రీహరికోట నుండి విజయవంతంగా ప్రయోగించన రోజు?

    (ఎ) 2017 ఫిబ్రవరి 10 (బి) 2017 ఫిబ్రవరి 15 (సి) 2017 మార్చి 10 (డి) 2017 మార్చి 15

www.eenadupratibha.net

11. 2017-18 కేంద్ర బడ్జెట్‌ను ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ ఏ రోజున ప్రవేశపెట్టారు?

(ఎ) 2017 ఫిబ్రవరి 1న (బి) 2017 ఫిబ్రవరి 28న (సి) 2017 మార్చి 1న (డి) 2017 మార్చి 2న

12. 2017 ఆస్ట్రేలియన్ ఓపెన్ టెన్నిస్ పురుషుల విజేత

(ఎ) రఫెల్ నాదల్ (బి) జకో విచ్ (సి) రోజర్ ఫెదరర్ (డి) ముర్రే

13. కేంద్ర-రాష్ట్ర సంబంధాలకు సంబంధించి తప్పుగా జతపరచబడినది?

(ఎ) సర్కారి యా కమీషన్ - 1983

(బి) రాజమన్నార్ కమీషన్ - 1969

(సి) ఆనందపూర్ సాహెబ్ తీర్మానం - 1973

(డి) ఎం.ఎం.పూంచీ కమీషన్ - 2002

14. రాజ్యాంగంలో ఏ నిబంధన వార్షిక ఆర్థిక ప్రకటన (బడ్జెట్)కు సంబంధించినది?

(ఎ) 108వ నిబంధన (బి) 109వ నిబంధన

(బి) 110వ నిబంధన (డి) 112వ నిబంధన

15. క్రింది వాటిలో శాసనమండలి లేని రాష్ట్రమేది?

(ఎ) ఉత్తరప్రదేశ్ (బి) బీహార్ (సి) కర్నాటక (డి) మధ్యప్రదేశ్

16. ప్రస్తుతం నీతిఅయోగ్ సి.ఇ.ఓ?

(ఎ) అమితాబ్ కాంత్ (బి) వి.కె.సారస్వతీ (సి) సింధుశ్రీ ఖుల్లర (డి) బిబేక్ దేబ్రాయ్

17. క్రింది వాటిలో ఏ రెండు రాష్ట్రాలు లోక్‌సభలో సమాన ప్రాతినిధ్యాన్ని కలిగి ఉన్నాయి?

(ఎ) పంజాబ్, హర్యానా (బి) అస్సాం, జార్ఖండ్ (సి) బీహార్, తమిళనాడు (డి) కేరళ, గుజరాత్

18. భారత రాజ్యాంగం ప్రకారం క్రింది వాటిలో ప్రాథమిక విధికానిది?

(ఎ) శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం (బి) ప్రభుత్వ ఆస్తులను సంరక్షించటం

(బి) ప్రభుత్వం విధించిన పన్నులను చెల్లించటం (డి) జాతీయ పతాకాన్ని గౌరవించటం

19. క్రిందివాటిలో ఏ ప్రాథమిక హక్కు కేవలం భారత పౌరులకి మాత్రమే లభిస్తుంది?

(ఎ) ఆర్టికల్ 14 క్రింద హక్కులు (బి) ఆర్టికల్ 21 క్రింద హక్కులు

(సి) ఆర్టికల్ 19 క్రింద హక్కులు (డి) ఆర్టికల్ 25 క్రింద హక్కులు

20. రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలలో ఏ నిబంధన గ్రామ పంచాయితీల గురించి పేర్కొన్నది?

(ఎ) 40వ నిబంధన (బి) 41వ నిబంధన (సి) 42వ నిబంధన (డి) 43వ నిబంధన

www.eenadupratibha.net

21. భారత యూనియన్‌లోకి మొదట అనుబంధ రాష్ట్రముగా చేర్చుకోబడిన రాష్ట్రం?

(ఎ) గోవా (బి) జమ్ము మరియు కాశ్మీర్ (సి) సిక్కిం (డి) అరుణాచల్ ప్రదేశ్

22. క్రింది వాటిలో రాజ్యాంగ పరమైన సంస్థను గుర్తించుము:

(ఎ) అంతర్-రాష్ట్రమండలి (బి) జాతీయ అభివృద్ధి మండలి

(సి) నీతి ఆయోగ్ (డి) జాతీయ ప్రణాళికా సంఘం

23. బాంబే, కలకత్తా, మద్రాస్ హైకోర్టులు ఏర్పడిన సంవత్సరం?

(ఎ) 1858 (బి) 1862 (సి) 1864 (డి) 1866

24. ప్రకటన-1 : జీవకణాలలో జాత్యంతర మరియు వివిధ జాతుల నడుమ జన్యు నిర్మాణాలలో మార్పులను చేకూర్చి మేలైన రకాల తయారీ జెనిటిక్ ఇంజనీరింగ్ విధులో ఒకటిగా పరిగణింపబడును.

ప్రకటన-2 : జన్యుపరివర్తిలో కణాలు వ్యవసాయం మరియు పశుగణాభివృద్ధిలో ఏకదిశ ఫలితాలను అందిస్థాయి.

(ఎ) రెండు ప్రకటనలు స్వతంత్రంగా మాత్రమే సత్యాలు

(బి) జి.ఎం. సాంకేతికత కేవలం వ్యవసాయ రంగానికే ఫలవంతమగును. దీని ప్రభావము జంతువుల మీద మనుష్యుల మీద అంత ప్రముఖంగా లేదు

(సి) జి.ఎం. సాంకేతికత ద్విదశ ఫలితాలనిస్తుంది. టెర్మినేటర్ విత్తనాలు దీనికి నిదర్శనంగా నిలుస్తాయి.

(డి) జి.ఎం. సాంకేతికతలో వైద్య జీవ సాంకేతిక శాస్త్రానికి మాత్రమే వర్తిస్తుంది. కావున వ్యవసాయంపై దీని ప్రభావాలుండవు.

25. ఈ క్రింది జంటలలో భారత దేశంలో విలుప్తత చెందబోతున్న జాతులు:

(ఎ) మర్రి మరియు నల్లబాతు

(బి) చింత మరియు రీసస్ కోతి

(సి) సింకోనా మరియు చిరుత

(డి) బెన్‌టింకియా నికోబారికా మరియు రెడ్ పాండా

26. ఒక భారతదేశ కంపెనీ జన్యురూపాంతర శీలత సాంకేతికత (GM .Technology)ను ఉపయోగించి మరియు IRRI. రూపొందించిన క్రొత్త వంగడం హయాంలో అధిక దిగుబడినిచ్చే వరి రకాన్ని అభివృద్ధి పరచదల్చినచో:

(ఎ) అది జాతీయ జీవ వైవిధ్య అథారిటీ క్రిందకుగాని లేక ICAR నియంత్రణ క్రిందకు గాని రాదు.

(బి) అది ముందుగా జాతీయ జీవ వైవిధ్య అథారిటీ అనుమతి పొందవలసి ఉండును.

(సి) అది జీవ వైవిధ్య నిర్వహణ కమిటి వారి అనుమతి పొందితే సరిపోతుంది. ఎన్‌బిఏ అనుమతి అవసరం లేదు

(డి) అది కేవలం IRRI నుండి మాత్రమే అనుమతి పొందాలి.

www.eenadupratibha.net

27. జాతీయ పర్యావరణ విధానం యొక్క ప్రధాన లక్ష్యాలలో చేర్చనిది:

(ఎ) పర్యావరణ వనరులను ప్రస్తుత మరియు భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా న్యాయబద్ధ వినియోగాన్ని నిర్ధారించడం.

(బి) పర్యావరణ సంబంధిత ఆందోళనలను విధానాలు, కార్యక్రమాలు, ప్రణాళికలు మరియు ప్రాజెక్టుల ద్వారా ఆర్థిక మరియు సామాజిక అభివృద్ధి ప్రణాళికలుగా అనుసంధానించడం.

(సి) పర్యావరణ ప్రతికూల ప్రభావాలను తగ్గించడం.

(డి) ప్రపంచ స్థాయిలో ఓజోన్ తరుగుదలను పర్యవేక్షించడం.

28. 'ది పోవర్టీ అండ్ అన్ బ్రిటీష్ రూల్ ఇన్ ఇండియా' గ్రంథ రచయిత?

(ఎ) దాదాభాయ్ నౌరోజీ (బి) గోపాలకృష్ణ గోఖలే

(సి) సురేంద్రనాథ్ బెనర్జీ (డి) గోవిందరనడ్

29. క్రింది వాటిలో మహాత్మాగాంధీకి సంబంధించని ఉద్యమం?

(ఎ) క్విట్ ఇండియా ఉద్యమం (బి) హోమ్ రూల్ ఉద్యమం

(సి) శాసనోల్లంఘన ఉద్యమం (డి) సహాయ నిరాకరణోద్యమం

30. సింధులోయ నాగరికత దీనిలో ప్రత్యేకీకరణ కలిగినది?

(ఎ) భవన నిర్మాణం (బి) పట్టణ ప్రణాళిక (సి) శిల్పకళ (డి) పైవన్ని

31. మౌర్యుల వెండి నాణాన్ని ఈ విధంగా పిలిచేవారు?

(ఎ) నిష్క (బి) కాకిని (సి) పణ (డి)శతమాన

32. జైనుల పవిత్ర గ్రంథాలు?

(ఎ) ఆగమాలు (బి) అంగాలు (సి) పర్వాలు (డి) ఉపాంగాలు

33. పృధ్వీరాజ్ చౌహాన్ మహమ్మద్ ఘోరిని ఓడించిన యుద్ధం?

(ఎ) తరైన్ యుద్ధం (బి) పానిపట్ (సి) తానేశ్వర్ (డి) చందావార్

34. క్రింది వారిలో నిరక్ష రాస్యులు?

(ఎ) ఔరంగజేబు (బి) జహంగీర్ (సి) అక్బర్ (డి) బాబర్

35. ఏ సంవత్సరంలో, ఎవరితో శివాజీ 'పురంధర్' సంధిపై సంతకాలు చేశాడు?

(ఎ) 1650-అఫ్జల్ ఖాన్ (బి) 1645-శిష్టాఖాన్

(సి) 1660-రాజా జశ్వంత్ సింగ్ (డి) 1665-రాజా జైసింగ్

www.eenadupratibha.net

36.క్రింద చెప్పబడిన ఏ ప్రదేశంలో మహాత్మాగాంధీ మొట్టమొదటి సత్యాగ్రహాన్ని భారతదేశంలో ప్రారంభించాడు?

(ఎ) అహమ్మద్ బాద్ (బి) బార్డోలీ (సి) చంపారన్ (డి) ఖేడా

37. సంథాల్ తెగ ప్రజలు ఈ రాష్ట్రాలలో నివశిస్తారు?

(ఎ) మహారాష్ట్ర, కర్నాటక, గుజరాత్ (బి) ఉత్తరప్రదేశ్, రాజస్తాన్, మధ్యప్రదేశ్

(సి) ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ (డి) పశ్చిమబెంగాల్, ఒడిషా, జార్ఖండ్

38.గత భౌమ మహాయుగంలో భౌతిక భూగోళ శాస్త్ర అధ్యయనం దేనిలో ఉన్నది?

(ఎ) బయో భూగోళ శాస్త్రం (బి) చారిత్రక భూగోళ శాస్త్రం

(సి) పాలియోగ్రఫీ (డి) పైవన్ని

39.ఉత్తర ధృవం ఎల్లప్పుడు కాంతిని కలిగి ఉండునది?

(ఎ) సెప్టెంబర్ 23నుండి మార్చి 21 వరకు

(బి) మార్చి 21నుండి సెప్టెంబర్ 23వరకు

(సి) జూన్ 21నుండి డిసెంబర్ 22వరకు

(డి) జూన్ 21న మాత్రమే

40.పవన వేగము ఆధారపడి ఉండునది?

(ఎ) భూ పరిభ్రమణము (బి) భూ భ్రమణము (సి) వాతావరణము (డి) పీడన ప్రవణత

41. క్రింది ఆనిలో ఏ ఉపదాతాలు మంగోలియాకు చెందుతాయి?

(ఎ) బంటు (బి) ఎస్కిమో (సి) నార్డిక్ (డి) అల్పైన్

42.సుమారుగా వ్యవసాయం ప్రారంభమైన కాలం?

(ఎ) 100 బి.సి. (బి) 2000 బి.సి. (సి) 4000 బి.సి. (డి) 7000 బి.సి.

43.సఖాలియన్ ప్రాంతం దీనికి ప్రాముఖ్యత పొందినది?

(ఎ) ఆయిల్ డ్రిల్లింగ్ (బి) పారిశ్రామికీకరణ

(సి) వజ్రాలు మరియు బంగారం (డి) ఇనుము మరియు బంగారం

44.క్రింది వానిలో ఏ భారతీయ ద్వీపాలు ఇండియా-శ్రీలంక మధ్య ఉన్నాయి?

(ఎ) ఎలీఫెంటా (బి) నికోబార్ (సి) రామేశ్వరం (డి) సల్సెట్టె

45.క్రింది వాటిలో ఏ రాష్ట్రంలో అతి తక్కువ ఒండ్రుమట్టి నేలలు ఉన్నాయి?

(ఎ) బీహార్ (బి) మధ్యప్రదేశ్ (సి) తమిళనాడు (డి) పంజాబ్

www.eenadupratibha.net

46.క్రింది వానిలో ఏ పర్వతాలు తూర్పు కనుమలు మరియు పశ్చిమ కనుమలు కలిసే చోట కనిపిస్తాయి?

(ఎ) ఆరావళి పర్వతాలు (బి) కార్డమమ్ పర్వతాలు

(సి) నీలగిరి పర్వతాలు (డి) శెవరాయ్ పర్వతాలు

47.దేశం యొక్క ఆర్థిక అభివృద్దిని కొలవడానికి అత్యంత విశ్వసనీయమైన కొలమానమేది?

(ఎ) స్థూల దేశాయ ఉత్పత్తి (బి) నికర దేశియ ఉత్పత్తి

(సి) నికర జాతీయ ఉత్పత్తి (డి) తలసరి వాస్తవ ఆదాయము

48.క్రింద పేర్కొన్న వాటిలో పేదరికంపై పోరాడే లక్షణాలు గలిగిన సంస్థలు ఏవి ప్రపంచంలో?

(1) అంతర్జాతీయ ద్రవ్యనిధి (2) ప్రపంచ బ్యాంక్

(3) ప్రపంచ వాణిజ్య సంస్థ (4) ప్రపంచ ఆరోగ్య సంస్థ

(ఎ) 1 మాత్రమే (బి) 1 మరియు 2 మాత్రమే

(సి) 1,2 మరియు 3 మాత్రమే (డి) 1, 2 మరియు 4 మాత్రమే

49.ఈ క్రింది వాటిలో వాడుక ఖాతా చెల్లింపుల సంతులనం క్రిందకు రానివేవి?

(ఎ) వస్తువులు (బి) సేవలు (సి) సేవలు (డి) బదిలీలు

50.ఎవరిని భారత సివిల్ సర్వీస్ పితామహుడుగా అభివర్ణిస్తారు?

(ఎ) లార్డ్ మెకాలే (బి) లార్డ్ కారన్ వాలిస్ (సి) బి.ఆర్. అంబేద్కర్ (డి)సర్దార్ పటేల్

51. క్రింది వాటిలో ఏది "కమిటీ ఆన్ పంచాయితీ రాజ్ ఇనిస్టిట్యుషన్స్"

(ఎ) జి.వి.కె. రావ్ కమిటీ (బి) ఎల్.ఎం. సింఘ్వి కమిటీ

(సి) బల్వంత్ రాయ్ మెహతా కమిటీ (డి) అశోక్ మెహతా కమిటీ

52.భారత రాష్ట్రపతి విటో అధికారము వేటియొక్క సమ్మేళనము?

(1) పాకెట్ వీటో (2) అబ్సల్యూట్ వీటో (3) సస్పెన్సివ్ వీటో (4) క్వాలిఫైడ్ వీటో

క్రింది సంకేతాలతో సరైన సమాధానము గుర్తించండి:

(ఎ) 1,2 మరియు 3 (బి) 2 మరియు 3 (సి) 1,3 మరియు4 (డి) 2 మరియు 4

www.eenadupratibha.net

53. ఈ క్రింది వానిలో ఏవి భారతదేశంలో విదేశి ప్రత్యక్ష పెట్టుబడి క్రింది ఉన్నాయి?

(1) భారతదేశంలో కంపెనీ అనుబంధ సంస్థలు

(2)మెజారిటీ విదేశీ ఈక్విటీ కలిగిన భారతీయ కంపెనీలు

(3) పూర్తిగా విదేశీ కంపెనీలచే పెట్టుబడి పెట్టిన కంపెనీలు

(4) పోర్ట్‌ఫోలియో పెట్టుబడులు.

క్రింది సంకేతాలతో సరైన సమాధానము గుర్తించండి:

(ఎ) 1,2,3 మరియు 4 (బి) 2 మరియు 4 మాత్రమే

(సి) 1 మరియు 3 మాత్రమే (డి) 1,2 మరియు 3 మాత్రమే

54. దేశం యొక్క చెల్లింపుల సంతులనం దేనియొక్క క్రమబద్ధమైన ముద్రిత సమాచారము?

(ఎ) సాధారణంగా ఒక సంవత్సరములో దేశం యొక్క అన్ని ఎగుమతులు మరియు దిగుమతులులావాదేవీలు

(బి) ఒక సంవత్సరంలో ఒక దేశం నుంచి చేసిన వస్తువుల ఎగుమతులు

(సి) ఒక దేశం, మరొక దేశం మధ్య జరిగిన ఆర్థిక లావాదేవీలు

(డి) ఒక దేశం నుండి మరియొక దేశానికి జరిగిన పెట్టుబడుల గమనము

55. భారతదేశంలో వనరుల పెంపుదల కొరకు లోటు ఫైనాన్సింగ్ విధానము ఉపయోగించడం దేని కొరకు?

(ఎ) ఆర్థిక అభివృద్ధికి (బి) ప్రజారుణ విముక్తి కొరకు

(సి) చెల్లింపుల సంతులనం సరిచేయుటకు (డి) విదేశీ రుణాలను సూక్ష్మీకరించడానికి

56. "నిర్భయ నిధి"ని క్రింది వానిలో ఏ మంత్రిత్వశాఖ ఆధీనంలో ఏర్పరిచారు?

(ఎ) ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ

(బి) మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ

(సి) ఆర్థిక మంత్రిత్వశాఖ

(డి) గృహమంత్రిత్వశాఖ

57. స్థూల జాతీయ ఆనందసూచి (జిఎన్‌హెచ్) అభివృద్ధి పరిచినది

(ఎ) నేపాల్ (బి) ఇండియా (సి) భూటాన్ (డి)నార్వే

58. క్రింది వాటిలో "కెన్-బెట్వా" నదీ అనుసంధాన ప్రాజెక్టు వల్ల ప్రభావతమయ్యే పులుల సంరక్షణ కేంద్రము ఏది?

(ఎ) సత్యమంగళం (బి) తాడోబా (సి)నాందాఫా (డి) పన్నా

www.eenadupratibha.net

59.పున: సంయోజన డిఎన్ఏ సాంకేతిక పరిజ్ఞానం (జెనిటిక్ ఇంజనీరింగ్) అంగీకరించే జన్యువుల బదిలీ

(1) విభిన్న మొక్కల జాతుల మధ్య (2) జంతువుల నుండి మొక్కలకు

(3) సూక్ష్మజీవుల నుండి ఉన్నత జీవులు

క్రింది సంకేతాలలో సరైన సమాధానము ఎంపిక చేయండి?

(ఎ) 1 మాత్రమే (బి) 2 మాత్రమే (సి) 1 మరియు 3 మాత్రమే (డి) 1,2 మరియు 3

60.క్రింది వాటిని వాటియొక్క నీటి పరిమాణం ఆధారంగా వరుస క్రమంలో హెచ్చించండి?

(1) గ్రుడ్డు (2) పాలు (3) మాంసము (4) చేప

(ఎ) 1-4-3-2 (బి)2-1-4-3 (సి) 1-3-4-2 (డి) 4-1-3-2

61. క్రింది వివరణములను పరిగణించుము?

(1) స్వేదన జలము విద్యుత్ వాహకము కాదు

(2) స్వేదన జలము యొక్క హైడ్రోజన్ సంభావ్యత (PH) ఏడు

పై వివరములలో సరైన వాటిని గుర్తించుము:

(ఎ) 1 మాత్రమే (బి) 2 మాత్రమే (సి)1 మరియు 2 (డి)1,2 రెండూ కాదు

62.ప్రతిరోదకాలు వేటి ద్వారా ఏర్పడతాయి?

(ఎ) టి సెల్స్ (బి) మోనోసైట్స్ (సి) ఫాగో సైట్స్ (డి) బి సెల్స్

63.వాటి కాండము యొక్క రకము ఆధారంగా భిన్నమైన దానిని గుర్తించండి:

(ఎ) వెదురు (బి) చెఱకు (సి) అరటి (డి) మామిడి

64.''ప్రాజెక్టులూన్'' ని అభివృద్ధి పరిచినది ఏది?

(ఎ) గూగల్ (బి) ఫేస్‌బుక్ (సి) యాహు (డి) ట్విట్టర్

65. ఎవరైనా ఆమ్లత్వం (ఎసిడిటీ)తో బాధపడుతుంటే వారు ఉపశమనం పొందడానికి తీసుకోవాల్సిన ఉత్తమ పదార్థము ఏది?

(ఎ) నిమ్మరసం (బి) వెనిగర్ (సి) బేకింగ్ సోడా సమ్మేళనం (డి) వాయుపూరిత మృదుపానీయము

66.న్యూట్రిన్‌కు సంబంధించి క్రింది వాటిలో సరైనది/సరైనవి ఏవి?

(1) న్యూట్రిన్ విద్యుత్‌చే ప్రేరేపించబడిన ఒక రేణువు

(2) ఇది లెప్టాన్ కుటుంబానికి చెందినది

క్రింది వానిలో సరైన సమాధానమును ఎంపిక చేయండి:

(ఎ) 1 మాత్రమే (బి) 2మాత్రమే (సి)1 మరియు 2 (డి)1,2, రెండూ కాదు

www.eenadupratibha.net

67. వేటి కారణంగా ఆమ్ల వర్షాలు పర్యావరణ కాలుష్యానికి కారణమవుతున్నాయి?

(ఎ) కార్బన్ డయాక్సైడ్ మరియు నైట్రోజన్ (బి) కార్బన్ డయాక్సైడ్ మరియు కార్బన్ మోనాక్సైడ్

(సి) ఓజోన్ మరియు కార్బన్ డయాక్సైడ్ (డి) నైట్రస్ ఆక్సయిడ్ మరియు సల్ఫర్ డయాక్సైడ్

68. నదీ పరిపాలనాక్రమముపై మీకు అర్ధమైనదేమిటో పేర్కొనండి?

(ఎ) నదీ జలాలను కాలువలు ద్వారా ఏడాది పొడవున ప్రవహింపచేయడం నదీజలాల పరిపాలన క్రమము

(బి) సైనోసోడియల్ స్వభావము కల నదీకాలువ యొక్క పరిణతి దశను గురించి పేర్కొంటుంది

(సి) నదీపరివాహక ప్రాంతము మరియు ఉపనదులను నదీ పరిపాలన ప్రాంతము అంటారు

(డి)నది మొదలు నుండి మూతి వరకు అడ్డముగా నున్న నిడివిని నదీ పాలకప్రాంతం అంటారు

69. ఇటీవల ప్రారంభమయిన 'మెయిడెన్ కోస్టల్ ఫీడర్ సర్వీస్' భారత, బంగ్లాదేశ్‌ల మధ్య వేటిని కలుపుతుంది

(ఎ) విశాఖపట్టణం మరియు పాంగ్‌యూన్ ఐసిటి

(బి) విశాఖపట్టణం మరియు చిట్టాగాంగ్

(సి) కృష్ణపట్టణం మరియు చిట్టాగాంగ్

(డి) హల్దియా-మోంగ్లా

70. క్రింది నదులలో భారతదేశంలో ఆరంభం కాని నది ఏది?

(ఎ) రావి (బి) బియాస్ (సి) సట్లెజ్ (డి) చినాబ్

71. త్సునామిలు ఏ తరంగాలచే సృష్టించబడ్డాయి?

(ఎ) మూన్‌స్పుల్ (బి) ఆయన రేఖా తుఫానులు

(సి) భూకంపాలు (డి) కుండపోత వర్షాలు

72. క్రింది వానిలో టాటూల ద్వారా ఒకరినుండి మరియొకరికి సంక్రమించే అంటు వ్యాధులు ఏవి?

(1) చికెన్ గున్యా (2) హెపటిటిస్-బి (3) హైచ్ఐవి, ఏయిడ్స్

సరి అయిన సమాధానం గుర్తించండి:

(ఎ) 1 మాత్రమే (బి) 2 మరియు 3 మాత్రమే

(సి) 1 మరియు 3 మాత్రమే (డి)1,2 మరియు 3 మాత్రమే

www.eenadupratibha.net

73. క్రింది ఖనిజాలలను పరిగణించండి?

(1) కాల్షియం (2) ఐరన్ (3) సోడియం

ఈ ఖనిజాలలో ఏది/ఏవి మానవదేహంలో కండరాల సంకోచానికి అవసరము

(ఎ) 1 మాత్రమే (బి) 2మరియు 3మాత్రమే

(సి) 1 మరియు 3 మాత్రమే (డి) 1,2 మరియు 3

74. క్రింద పేర్కొన్న వ్యాధులను పరిగణించండి?

(1) డిప్తీరియా (కంఠసర్పి) (2) చికెన్ ఫాక్స్ (పొంగు) (3) స్మాల్ పాక్స్ (మశూచి)

పై వ్యాధులలో భారతదేశంలో అంతరించబడిన వ్యాధి/వ్యాధులు ఏవి?

(ఎ)1 మరియు 2 మాత్రమే (బి) 3 మాత్రమే (సి) 1,2 మరియు 3 (డి) ఏవి కాదు

75. బదిలీ సాగు యొక్క ముఖ్య లక్షణము ఏది?

(ఎ) పంటలను హెచ్చించుట (బి) పొలముల మార్పిడి (రంగాల భ్రమణము)

(సి) ఒకే రకమైన పంట (డి) రెండు రకాల పంటలు

76. అమరావతి అనే పేరు రావడానికి కారణము అయిన ప్రసిద్ధ అమరేశ్వర ఆలయంలో కొలువైన దేవుడు ఎవరు?

(ఎ) విష్ణువు (బి) బ్రహ్మ (సి) శివుడు (డి) గణేషుడు

77. ఎవరి నాయకత్వంలో కాశ్మీర్‌లో నాలుగవ బౌద్ద సంగీత జరిగింది?

(ఎ) బిందుసారుడు (బి) అశోకుడు (సి) కుణాలుడు (డి) కనిష్కుడు

78. క్రింది వారిలో భారతదేశంలో విజయం సాధించిన మొట్టమొదటి అరబ్ దండయాత్రికుడు ఎవరు?

ఎ) మహ్మద్ ఘోరీ (బి) మహ్మద్ బీన్ ఖాశిం

(సి) మహ్మద్ ఘజ్నీ (డి) జెంగీస్ ఖాన్

79. క్రింది వారిలో కరువు బాధితులకు విముక్తి కలిగించడానికి కరువు నియమావళిని అమలు చేసిన ఢిల్లీ సుల్తాన్ ఎవరు?

(ఎ) మహ్మద్ తుగ్లక్ (బి) బహ్లల్ లోడీ (సి) అల్లావుద్దీన్ ఖిల్జీ (డి) బాల్బన్

80. లండన్‌లో 1904లో ఇండియన్ హోమ్‌రూల్ సొసైటీ (ఇండియా హౌస్) అనే సంస్థను స్థాపించనవారెవరు?

(ఎ) వీర్ సావార్కర్ (బి) తారక్‌నాద్ దాస్ (సి) శ్యామ్ జీ కృష్ణవర్మ (డి) లాలా హరదయాళ్

81. క్రింది వారిలో గాంధిజీకి మహత్మ అనే బిరుదునిచ్చిన విశిష్ఠ వ్యక్తి ఎవరు?

(ఎ) సర్దార్ వల్లభాయ్ పటేల్ (బి) బి.ఆర్.అంబేద్కర్

(సి) డా॥ రాజేంద్రప్రసాద్ (డి) రవీంద్రనాద్ ఠాగూర్

www.eenadupratibha.net

82. 73వ రాజ్యాంగ సవరణ చట్టం వర్తించని రాష్ట్రాలు ఏవి?

(1) నాగాలాండ్ (2) మిజోరామ్ (3) జమ్మూ-కాశ్మీర్ (4) మేఘాలయా

(ఎ) 1 మరియు 2 (బి) 1,2 మరియు 4 (సి) 1,2,3 మరియు 4 (డి) 2 మరియు 3

83. ఈ క్రింది ఏ ఈశాన్య రాష్ట్రాలలో యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశాలను గుర్తించారు?

(1)అస్సామ్ (2) మేఘాలయ (3) అరుణాచలప్రదేశ్ (4) త్రిపుర

సరైన సమాధానము గుర్తించండి?

(ఎ) 1 మాత్రమే (బి) 1 మరియు 2 (సి) 1,2 మరియు 3 (డి) 1,2,3 మరియు 4

84. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినంగా ప్రపంచ వ్యాప్తంగా ఏ రోజును పాటిస్తున్నారు?

(ఎ) 29 మే (బి) 30 మే (సి) 31 మే (డి) 10 జూన్

85. అమెరికాలో ప్రధాన కార్యాలయము గల ప్రపంచ బ్యాంక్ ప్రస్తుత అధ్యక్షులు ఎవరు?

(ఎ) జాక్విమ్ లెవీ (బి) షావోలిన్ యాంగ్ (సి) క్రిస్టలీన జార్జివ (డి) జిమ్ యాంగ్ కిమ్

86. ఇటీవల 43వ జి-7 సమావేశాలు ఎక్కడ జరిగాయి?

(ఎ) గ్రీస్ (బి) రష్యా (సి) చైనా (డి) ఇటలీ

87. ఆసియన్ గ్రాండ్ ఫిక్స్ అథ్లెటిక్స్ మీట్ రెండవ లీగ్‌లో భారత్ ఆరు పతకాలు సాధించింది. వీటిలో ఒకే బంగారు పతకం సాధించిన వారెవరు?

(ఎ) రీమా మాలిక్ (బి) నీనా వరకిల్ (సి) అరుణిమా రావు (డి) రైమా సేన్ గుప్తా

88. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం వెలుపల తేలుతూ అంతరిక్షంలో అత్యధికంగా నడిచిన రికార్డును బద్దలు కొట్టి చరిత్ర సృష్టించిన అమెరికా అంతరిక్ష యాత్రికురాలు ఎవరు?

(ఎ) థామస్ అకెర్స్ (బి) ఐదైన్ ఎయిమ్‌బిత్‌వ్

(సి) వ్లాదిమిర్ అక్స్యయన్‌వ్ (డి) పెగ్గీ వాట్సన్

89. రక్షణ దళాలకు సంబంధించి కీలక సాంకేతిక పరిజ్ఞానానికి సంబంధించిన అంశాలపై భారతీయ సైన్యం మరియు మద్రాస్ ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీల మధ్య ఒక అవగాహన ఒప్పందం జరిగింది. ప్రస్తుత భారత సైన్యాధిపతి ఎవరు?

(ఎ) జనరల్ బీరేంద్ర సింగ్ దన్‌య (బి)జనరల్ సునీల్ లాంబా

(సి) జనరల్ దల్బీర్ సింగ్ (డి) జనరల్ బిపిన్ రావత్

90. ఫిజీ దేశ రక్షణా మరియు జాతీయ భద్రత మంత్రి రతు ఇనోకె కుబావ్ బొలా-రక్షణా, ఆర్థిక మరియు కార్పోరేట్ వ్యవహారాల మంత్రి శ్రీఅరుణ్‌జైటీ మధ్దయ అవగాహన ఒప్పందం జరిగింది. ఫిజీ రాజధాని ఏది?

(ఎ) బాకు (బి) సువా (సి) సమ్‌నా (డి) ఫాలోహ

www.eenadupratibha.net

91. బార్సిలోనా స్ట్రయికర్ లియోనల్ మెస్సి స్పానిష్ లీగ్‌లో 37 గోల్స్ సాధించి నాలుగవ సారి యూరోపియన్ బంగారు బూటు గెలుచుకోవడం ద్వారా ఎవరి రికార్డుకు సమానమయ్యాడు?

(ఎ) క్రిస్టియాన్ రోనాల్డ్ (బి) నైమార్ (సి)పీలే (డి) జినెదిన్ జిదాన్

92. అమెరికా తన రక్షణ వ్యవస్థ కొరకు మొట్టమొదటి సారిగా ఐసిబిఎం ను విజయవంతంగా ప్రయోగించింది.

ఐసిబిఎంలో 'బి' అంటే ఏమిటి?

(ఎ) బాలిస్టిక్ (బి) బ్లేగన్ (సి) బూమ్‌రాంగ్ (డి) బుల్లెట్

93. భారతదేశం 3000 కిలోమీటర్ల పరిధిగల అగ్ని-3 బాలిస్టిక్ క్షిపణిని ఇటీవల ఒరిస్సా రాష్ట్రంలోని అబ్దుల్ కలాం దీవి నుండి విజయవంతంగా ప్రయోగించింది. అబ్దుల్ కలాం దీవి యొక్క ముందు పేరు ఏమిటి?

(ఎ) వీలర్స్ ఐలాండ్ (బి) బేతాడ్ ఐలాండ్

(సి) విక్రమ్ సారాభాయ్ ఐలాండ్ (డి) సీ-సా ఐలాండ్

94. ఒక క్లబ్‌లో కేవలం పెద్ద మనుషులు మాత్రమే సభ్యులు. చలా మంది సభ్యులు అధికారులు కొంతమంది అధికారులు విందుకు ఆహ్వానించబడ్డారు?

పై సమీకరణములు ప్రాతిపదికగా క్రింది వానిలో సరైన దానిని గుర్తించండి:

(ఎ) క్లబ్‌లో సభ్యులందరూ విందుకు ఆహ్వానించబడ్డారు

(బి) కొంతమంది అధికారులు పెద్ద మనుషులు కారు

(సి) క్లబ్‌లోని సభ్యులందరూ పెద్దమనుషులే

(డి) ఒక్క పెద్దమనుష్యులు మాత్రమే విందుకు ఆహ్వానించబడ్డారు

95. x,q యొక్క కుమారుడు, q మరియు y సోదరిలు, z,yకు తల్లి మరియు p,z యొక్క కుమారుడు

వీటి ఆధారంగా క్రిందివానిలో సరిఅయినదేది

(ఎ) p,x కు మేనమామ (బి) p మరియు y లు సోదరిలు

(సి) x మరియు pలు కజిన్స్(డి) q,p యొక్క భార్య

96. ఒక బల్లపై P,Q,R,S,T అనే ఐదు పుస్తకాలు ఉంచబడ్డాయి. P యొక్క స్థానం T కి దిగువన, Rయొక్క స్థానం Sకి ఎగువన, Q యొక్క స్థానం

Pకి దిగువన మరియు Sయొక్క స్థానం T కి ఎగువన దీనిని బట్టి ఏ పుస్తకం బల్లయొక్క ఉపరితలమును అనుకోని వుంది.

(ఎ) P (బి) Q (సి) P (డి) T

97. అజ్ఞానము: చదువు:: రోగము:

(ఎ) హస్పిటల్ (బి) మెడిసిన్ (సి) డాక్టర్ (డి) నర్సు

www.eenadupratibha.net

98.140 మీటర్లు పొడవుగల రైలు గంటకు 60 K.M.P.H. వేగంతో 260 మీటర్లుగల ప్లాట్‌ఫారంను ఎంత సమయంలో దాటుతుంది

(ఎ) 18 సెకన్లు (బి) 20 సెకన్లు (సి) 22 సెకన్లు (డి) 24 సెకన్లు

99.30KM ప్రయాణానికి Aకు Bకన్నా రెండుగంటల సమయం అధికంగా పడుతుంది. ఒకవేళ A తన వేగాన్ని రెట్టింపు చేస్తే Bకన్నా ఒక గంట తక్కువ సమయం పడుతుంది. Aయొక్క వేగమెంత

(ఎ)3 km/h (బి)skm/h (సి)7km/h (డి)8km/h

100. స్టాపుల సమయం మినహాయిస్తే బస్సు యొక్క వేగం 54 K.M.P.H మరియు స్టాపులతో సహబస్సు యొక్క వేగం 45K.M.P.Hఅయిన బస్సు ఒక గంటలో ఎంతసేపు ఆగుతుంది.

(ఎ) 5 ని॥లు (బి) 8 ని॥లు (సి) 10 ని॥లు (డి) 14 ని॥లు

101. 5గురు మహిళలు లేదా 8 మంది బాలికలు ఒక పనిని 84రోజులు చేస్తే, అంతేపనిని 10 మంది మహిళలు మరియు 5గురు బాలికలు ఎన్నిరోజులలో చేస్తారు

(ఎ) 16రోజులు (బి) 24రోజులు (సి) 28రోజులు (డి) 32రోజులు

102. ఒక పనిని Aరోజుకు 9గంటలు చొప్పున 7 రోజులలో చేస్తే Bఒక్కడే రోజుకు 7గంటలు చొప్పున 6రోజులలో చేస్తాడు. ఇరువరూ కలిసి ఆ పనిని రోజుకు 42/5గంటలు చొప్పున ఎన్ని రోజులలో చేస్తారు.

(ఎ) 2రోజులు (బి) 3రోజులు (సి) 3రోజులు (డి) 5రోజులు

103. x ఒక పనిని 80రోజులలో చేస్తాడు. ఇతను 10రోజులు పనిచేసిన అనంతరము మిగతా పనిని y ఒక్కడే 42రోజులలో పూర్తి చేస్తాడు. x మరియు yకలిసి పనిచేస్తే ఆ పనిని ఎన్నిరోజులలో పూర్తి చేస్తారు.

(ఎ) 27రోజులు (బి) 29 రోజులు (సి) 30రోజులు (డి) 33రోజులు

104. A,B తో చెప్పాడు "నిన్న నేను కలిసిన బాలిక నా స్నేహితుడి యొక్క అమ్మగారి యొక్క బావగారి కనిష్ట కుమార్తె"

A యొక్క స్నేహితుడికి ఆ బాలిక ఏమవుతుంది?

(ఎ) మేనకోడలు (బి) కజిన్ (సి) స్నేహితురాలు (డి) కుమార్తె

105. రామ్ మరియు శ్యామ్‌లు ఒకే ప్రదేశం నుండి వ్యతిరేక దిశలలో బయలుదేరి ప్రతీ కిలోమీటర్ తరువాత రామ్ ఎడమవైపు, శ్యామ్ కుడివైపు తిరుగుతున్నారు.

అయినా క్రింది వానిలో సరి అయిన దానిని గుర్తించండి:

(ఎ) 2 కి.మీ ప్రయాణం తరువాత వారి మధ్య దూరం 4 కిలోమీటర్లు

(బి) ప్రతీ 3కిలోమీటర్లు ప్రయాణంలో వారు కలుస్తారు

(సి) ఇరువురు 4 కిలోమీటర్లు ప్రయాణం తరువాత వారు మొదటిసారి కలిసారు

(డి) వారు కలుసుకోకుండా మళ్ళీ ప్రయాణం కొనసాగిస్తున్నారు

www.eenadupratibha.net

105. ఒక వేళ PEN=35, CAP=20 మరియు RUN=53 అయినా RACE=?

(ఎ) 24 (బి) 20 (సి) 23 (డి) 27

107. ఒక ఎలుగుబంటి ప్రతీరోజు 65పౌండ్లు చేపలను, ప్రతీ 6వరోజు 45పౌండ్లు చేపలను తింటుంది. ఇదే విధంగా 200రోజులు తింటే మొత్తం ఎన్ని పౌండ్లు చేపలు తింటుంది.

(ఎ) 12340పౌండ్లు (బి) 11304 పౌండ్లు (సి) 12530 పౌండ్లు (డి) 10850 పౌండ్లు

108. ఒక గడియారంలో సమయం 3:15 ఉన్నప్పుడు గంటల ముల్లు మరియు నిముషాల ముల్లు మధ్య లఘుకోణము ఎంత?

(ఎ)$0^0$ (బి) $5^0$ (సి)$7.5^0$ (డి) $9.5^0$

109. ఒక వీధిలో 1000 భవనాలు ఉన్నాయి. వాటికి నెంబర్లు ఇవ్వడానికి గుత్తెదారునికి 1 నుండి 1000 వరకు ఎన్ని సున్నాలు అవసరమవుతాయి?

(ఎ) 200 (బి) 190 (సి) 192 (డి) 210

110. ఒక కుటుంబము పాల్గొన్న విందులో ఇద్దరు తండ్రులు, ఇద్దరు తల్లులు, ఇద్దరు కుమారులు, ఒక మావగారు, ఒక అత్తగారు, ఒక కోడలు, ఒక తాతగారు, ఒక బామ్మగారు మరియు ఒక మనవడు ఉండాలంటే కనీసం ఎంతమంది సభ్యులు పాల్గొనాలి?

(ఎ) 3 (బి) 5 (సి) 7 (డి) 8

111. ఒక వరుసలో జె ఎడమ నుండి 11వ స్థానంలో ఉన్నాడు. కె కుడి నుండి 10వ స్థానంలో ఉన్నాడు. జె మరియు కెలు పరస్పరం స్థానాలు మారితే జె ఎడమ నుండి 18వ స్థానంలో అవుతుంది. జె మరియు కెలను మినహాయించి ఆ వరుసలో ఎంత మంది ఉన్నారు?

(ఎ) 27 (బి) 26 (సి) 25 (డి) 24

112. త్రిభుజము చుట్టుకొలత 13 దాని యొక్క రెండు చిన్న భుజము సంఖ్యా x విలువలు మరియు x+1 మూడవ భుజనము కొలత ఎంత?

(ఎ) 2 (బి) 4 (సి) 6 (డి) 8

113. ఒక వ్యక్తి తన వద్ద ఉన్న బుట్ట మామిడి పండ్లతో నింపుతున్నాడు. ప్రతీ రోజు ఆ బుట్టలో క్రితం రోజు ఎన్ని మామిడి పండ్లు గలవో అన్ని పండు బుట్టలు వేయును. బుట్ట మొత్తం మామిడి పండ్లతో నింపుటకు 24రోజులు పట్టిన ఎన్ని రోజులు తరువాత బుట్ట 1/4భాగం నిండును.

(ఎ) 6రోజులు (బి) 12రోజులు (సి) 17రోజులు (డి) 22రోజులు

114. ఒక అరుదైన నాణేముల సేకరణలో ప్రతి మూడు బంగారము కాని నాణెములలో ఒక బంగారు నాణెం ఉంది. మరో 10 బంగారు నాణెములను ఈ సేకరణకు కలపగా, బంగారు, బంగారేతర నాణెముల నిష్పత్తి 1:2 అయింది. ఈ విషయం ఆధారంగా ఈ సేకరణలోని మొత్తం నాణెములు యిపుడు ఎన్ని?

(ఎ) 90 (బి) 80 (సి) 60 (డి) 50

www.eenadupratibha.net

115. ‘జె మరియు హెచ్’ అనే వాళ్ళు ఎప్పుడూ కలిసి ఉండే విధంగా నలుగురు పిల్లల్ని ఎన్ని విధాలుగా వరుసల్లో పిలువవచ్చును?

(ఎ) 6 (బి) 12 (సి) 18 (డి) 24

116. X వయస్సు Y వయస్సు కంటే 2 సంవత్సరములు పెద్ద Y వయస్సు Z వయస్సు కంటె రెట్టింపు మరియు ఆ ముగ్గురి X,Y,Z ల వయస్సు మొత్తం 27 అయిన వారి వయస్సులలో Y వయస్సు ఎంత?

(ఎ) 5 (బి) 7 (సి) 12 (డి) 10

117. ఒక రెండంకెల సంఖ్యనందు, ఆ సంఖ్యకు, దానిస్థానములు మార్చి రాసిన సంఖ్యకు బేధము 36 మరియు దాని రెండు సంఖ్యల మధ్య నిష్పత్తి 1:2 అయిన ఆ రెండు అంకెల మొత్తము, భేదముల మధ్య భేదము ఎంత?

(ఎ) 8 (బి) 4 (సి) 12 (డి) 10

118. ఒక ధనాత్మక సంఖ్యను 17 పెంచిన, అది దాని విలోమమునకు 60రెట్ల అయిన ఆ ధనాత్మక సంఖ్య ఎంత?

(ఎ) 17 (బి) 3 (సి) 12 (డి) 10

119. ఒక వేళ FRIEND కి సంకేతం HUMJTKఅయితే CANDLE సంకేతం ఏమిటి?

(ఎ) EDRIRL (బి)DCQHQK (సి) ESJFM (డి)FYOBOC

120. శ్యామ్ తూర్పుదిశగా 5 కి.మీ నడిచి ఎడమవైపు తిరిగి 6 కి.మీ. నడిచి మళ్ళీ కుడివైపు తిరిగి 9 కి.మీ. నడిచి చివరిగా కుడివైపు తిరిగి 6 కి.మీ. నడిచినా బయలుదేరిన ప్రదేశం నుండి ఎంత దూరంలో ఉన్నాడు?

(ఎ) 26 కి.మీ. (బి) 21 కి.మీ. (సి) 14 కి.మీ (డి) 9 కి.మీ.

121. క్రింది ఇచ్చిన పదాలను అర్థవంతమైన క్రమంలో పెట్టండి?

(1) ప్రొబేషన్ (2) ఇంటర్వ్యూ (3) సెలక్షన్ (4) ఎపాయింట్‌మెంట్

(5) అడ్వర్‌టైజ్‌మెంట్ (6) అప్లికేషన్

(ఎ) 5,6,3,2,4,1 (బి) 5,6,4,2,3,1 (సి) 5,6,2,3,4,1 (డి) 6,5,4,2,3,1

122. ఊహించండి?

(1) గడియారంలో గంటల ముల్లు, నిముషాల ముల్లు త్రుళ్ళకుండా కదులుతున్నాయి

(2) గడియారంలో సమయం 8 గంటలు 9 గంటలు మధ్యచూపిస్తుంది

(3) రెండు ముల్లులు (గంటలు మరియు నిముషాలు) ఒక దానిపై మఱియొకటి ఉన్నాయి

వీటిని బట్టి గడియారంలో మళ్ళీ ఎన్ని నిముషాలు తరువాత (దగ్గరి సంఖ్య) రెండు ముల్లులు ఒక దానిపై మఱియొకటి వస్తాయి

(ఎ) 60 (బి) 62 (సి) 65 (డి) 67

123. ఒకవేళ నెలలో 3వరోజు సోమవారం అయితే నెలలో 21వ తారీఖు నుండి 5వరోజు ఏ వారము

(ఎ) సోమవారము (బి) మంగళవారము (సి) బుధవారము (డి) శుక్రవారము

www.eenadupratibha.net

124. వరుసగా 1/2 మరియు 3/4వంతున పాలతో నిండిన రెండు గ్లాసులలో మిగిలిన భాగానికి నీరు కలిపి వాటిని మరియొక పాత్రలో పోసినచో ఇప్పుడు ఆ మిశ్రమంలో పాలు మరియు నీరు నిష్పత్తి ఎంత?

(ఎ) 1:3 (బి) 2:3 (సి) 3:2 (డి) 5:3

125. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 7గురు విద్యార్థులకు 700రూపాయల నగదు బహుమతిని వారి ప్రతిభ ప్రాతిపదికగా 20 రూపాయల వంతున తగిస్తూ బహుమతిగా అందచేసినా కనిష్ట బహుమతి పొందిన విద్యార్థి అందుకొన్న మొత్తమెంత?

(ఎ)Rs.30 (బి)Rs.40 (సి) Rs.60 (డి)Rs.80

126. ఒక సినిమా కొరకు సంగీత దర్శకుడికి విభిన్న అంశలలో కంపోజీషన్ కొరకు 4వ్యక్తులు కావలసివచ్చింది. 7గురు వ్యక్తులు అందుబాటులో ఉన్నారు. వారు రోహిత్, తాన్యా, శోభ, కౌషాల్, కునాల్, ముఖేష్ మరియు జస్వంత్, రోహిత్ మరియు తాన్యా కలిసి పనిచేయరు. కునాల్ మరియు శోభా కలిసి పనిచేయరు. కునాల్ మరియు ముఖేష్ కలిసి పనిచేయాలని కోరుకుంటున్నారు.

ఈ క్రింది వానిలో దర్శకుడు ఎంపిక చేసిన అంగీకారయోగమైన గ్రూపు ఏది?

(ఎ) రోహిత్, శోభా, కునాల్ మరియు కౌశాల్

(బి) తాన్యా, కౌశాల్, శోభా మరియు రోహిత్

(సి) తాన్యా, ముఖేష్; కునాల్ మరియు జస్వంత్

(డి) శోభా, తాన్యా, రోహిత్ మరియు ముఖేష్

127. ఒక కళాశాలలో ఐదు హబీ క్లబ్‌లు ఉన్నాయి. అవి ఫోటోగ్రఫీ, యాచింగ్, చెస్, ఎలక్ట్రానిక్స్ మరియు గార్డెనింగ్, గార్డెనింగ్ గ్రూఫ్ ప్రతీ రెండవ రోజు, ఎలక్ట్రానిక్స్ గ్రూఫ్ ప్రతీ మూడవరోజు, చెస్ గ్రూప్ ప్రతీ నాలుగవ రోజు, యాచింగ్ గ్రూప్ ప్రతీ ఐదవ రోజు మరియు ఫోటోగ్రఫి, గ్రూప్ ప్రతీ ఆరవ రోజు కలుస్తుంటాయి. 180రోజుల నిడివిలో ఐదు గ్రూపులు ఒకే రోజు కలవడము ఎన్నిసార్లు జరుగుతుంది.

(ఎ) 3 (బి) 5 (సి) 10 (డి) 18

128. ఒక తోటమాలి వద్ద 1000 మొక్కలు ఉన్నాయి. వీటిని అతను వరుసలు మరియు పంక్తులు సమానంగా ఉండేటట్లు పాతాలనుకొన్నాడు. అలాగయినా అతనికి కావలసిన కనీస మొక్కల సంఖ్య ఎంత?

(ఎ) 14 (బి) 24 (సి) 32 (డి) 34

129. ఒక పరీక్షలో ఏ-బి-సి అనే సబ్జెక్టులు ఉన్నాయి. విద్యార్థి అన్ని సబ్జెక్టులలోను పాస్ అవ్వాలి. కాని 20శాతం మంది 'ఎ' సబ్జెక్టులోను 22మంది 'బి' సబ్జెక్టులోను 16శాతం మంది 'సి' సబ్జెక్టులోను ఫెయిల్ అయినచో, అన్ని సబ్జెక్టులు పాస్ అయిన వారి సంఖ్య వేటి మధ్య వుంటుంది.

(ఎ) 42శాతం మరియు 84శాతం (బి) 42శాతం మరియు 78శాతం

(సి) 58శాతం మరియు 78శాతం (డి) 58శాతం మరియు 84శాతం

www.eenadupratibha.net

130. తులసీరామ్ 12,000 మొత్తాన్ని 10శాతం సాధారణ వడ్డీకి అప్పుతెచ్చి వెంటనే అంతే వడ్డీరేటుతో చక్రవడ్డీగా పెట్టుబడి పెడితే 3 సం॥రాలు అనంతరము అతను పొందిన లాభమెంత?

(ఎ)372 (బి) 382 (సి) 362 (డి) 392

131. 4000 జనాభా కలిగిన గ్రామంలో రోజుకు ఒక మనిషికి 150 లీటర్లు నీరు అవసరమయిన 20M x 15M x 6M కొలతలు గల ట్యాంక్‌లోని నీరు ఎన్నిరోజులు వస్తుంది.

(ఎ) 2రోజులు (బి) 3రోజులు (సి) 4రోజులు (డి) 5రోజులు

132. నీవు ఇళ్ళులేని ప్రజల కోసం శీతాకాలంలో రాత్రివసతి ఏర్పాటు చేసే ప్రాజెక్టు చేపట్టావు. వీటిని ఏర్పాటు చేసి వారం రోజులకు, ఆ ప్రాంతంలో నివసిస్తున్న వారి నుండి తమ ప్రాంతంలో దొంగతనాలు పెరిగిపోయినందున వసతి గృహాలను తొలగించమనే ఫిర్యాదులు వచ్చాయి. నీవు ఏమి చేస్తావు.

(ఎ) సమీప పోలీస్ స్టేషన్‌లో లిఖిత పూర్వక ఫిర్యాదు ఇమ్మని కోరతావు

(బి) ఆ వ్యవహారములను విచారిస్తామని నివాసితులకు హామీ ఇస్తావు

(సి) తన ప్రయత్నాన్ని మావనత దృక్పథంతో చూడమని నివాసితులను కోరతావు

(డి) వారి ఫిర్యాదులను పట్టించుకోకుండా ప్రాజెక్టు కొనసాగిస్తావు

133. ఉత్తర-దక్షిణంగా వెళుతున్న రహదారిపై A,B లు ఎదురు ఎదురు గృహాలలో వున్నారు. A పడమర వైపు ఉన్నాడు A తన గృహము నుండి వెలుపలకు వచ్చి ఎడమ వైపు తిరిగి 5 కిలోమీర్లు, కుడివైపు తిరిగి 5 కిలోమీటర్లు ప్రయాణించి D ఇంటి ముందు ఉన్నాడు. B కూడా అదే విధంగా ప్రయాణించి C ఇంటి ముందు ఉన్నాడు. ఈ సందర్భంలో క్రింది ప్రకటనలలో సరి అయినది ఏది?

(ఎ) C మరియు D లు అదే వీధిలో నివసిస్తున్నారు

(బి) C యొక్క ఇల్లు దక్షిణ ముఖంగా వుంది

(సి) C మరియు Dయొక్క గృహాలు 20 కి.మీ. లోపలే ఉన్నాయి

(డి) పైవేవికాదు

134. మానవ అభివృద్ధి సూచిక (హెచ్.డి.ఐ) ర్యాంకులు నిర్ణయించడానికి ఏయే అంశాలను పరిగణనలోకి తీసుకుంటుంది?

(1) జీవనస్థాయి (2) మహిళా సాధికరత (3) విద్యాస్థాయి (4) జీవన సాఫల్యకాలం

135. క్రింది వాటిని పరిగణించండి?

| | |
|---|---|
| 2 | 6 |
| 80 | 24 |

| | |
|---|---|
| 3 | ? |
| 120 | 36 |

ప్రశ్నార్ధకం వద్ద ఉండవలసిన సంఖ్యను కనుగొనండి

(ఎ) 7 (బి) 8 (సి) 9 (డి) 12

www.eenadupratibha.net

దిశ:: క్రింది రచనను చదివి ఇచ్చిన ప్రశ్నలకు తగిన సమాధానం గుర్తించండి: 136 నుండి 138

ఆధునిక జీవ సాంకేతిక శాస్త్రము, ప్రత్యేకించి జన్యుమార్పిడి పంటలు ప్రపంచములోని అన్ని సమస్యలను అంతం చేసేదిగాను పేదరికాన్ని పారద్రోలే మంత్రంగాను, అసమతుల్య ఆహార సమస్యలకు పరిష్కారం గాను, పర్యావరణ హానిని ఆపేదిగాను వర్ణిస్తూ వుంటారు. దీనికి విరుద్ధంగా కొంతమంది సాంకేతికత అంటే యంత్రభూతములును తయారు చేసేదిగాను, అన్ని మానవ విపత్తులకు కారణము విజ్ఞానం అంటారు. ఇప్పుడు వ్యవసాయ రంగంలో ఉపయోగిస్తున్న అనేకమయిన సాంకేతిక మార్పులు ఎన్నో ఊహించని పరిణామాలకు దారితీయవచ్చు మరియు వాటి భద్రత, భవిష్యత్తు ఆచరణ సురక్షితము కాకపోవచ్చు.

అయితే నిజం ఎప్పటిలాగే ఈ రెండింటికీ మధ్యస్తంగాను ఇంకా చాలా క్లిష్టంగాను వుంటుంది. నిజానికి ప్రపంచం మొత్తం ఆహార ఉత్పాదన ఈ ప్రపంచంలో మనుష్యులు అందరి ఆకలి తీర్చేందుకు సరిపోతుంది. నిజానికి సమస్య ఆ సమతుల్య పంపిణీ ఇది ప్రజలలో ఎక్కువ భాగానికి అందకుండా చేస్తుంది. అదే విధంగా రైతులు ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలకు చెందిన రైతులు ఎన్నో కష్ట, నష్టాలకు గురి అవుతున్నారు. మౌలిక సదుపాయాలు లేకపోవడం, ఉత్పత్తులను విక్రయించడానికి స్థిరమైన సదుపాయాలు లేకపోవడం వ్యవసాయానికి కావలిసిన వస్తువులు, ఆహార ఉత్పత్తులు చంచలమైన ధరలు ఉండడం మొదలైనవి, జీవ సాంకేతిక శాస్త్రం పరిష్కరించడం మాట అటుంచి కనీసం పరిగణలోకి కూడా రాదు.

సాంప్రదాయ పద్ధతులలో జరిగే వ్యవసాయము అందరూ పాటించే అభివృద్ధి పోకడల కంటే, ఈ ఆధునిక, అతివేగంగా అభివృద్ధి పరిచిన మొక్కలు వల్ల కలిగే ఉపయోగాలు చాలా ఎక్కువ అన్నమాట వాస్తవమే. ఈ క్రొత్త సాంకేతిక జన్యు నియంత్రణ ద్వారా క్రిమి, కీటకాలను సమర్ధవంతంగా ఎదుర్కొనే విత్తనాలు, పంటలను ఇవ్వగలవని భావిస్తాము. దీనివల్ల క్రిమి సంహారక మందుల వాడకం తగ్గుతుందని, ఉత్పత్తి పెరుగుతుంది కూడా

అయితే అతి మౌలికమైన ప్రశ్న ఏమిటంటే ఈ జన్యు మార్పిడి విధానం క్షేమకరమా అన్నదే కాకుండా, దీని భవిష్యత్తు పరిణామాలు ఎలా ఉంటాయో తెలియకుండా ఈ ప్రక్రియ అంత అవసరమా అనే విషయం ఇంకా సందిగ్దంలోనే వున్నది. ఇది ఇలా సమసిపోలేదు. ఈ వివాదం త్వరగా ముగిసేలా కూడా లేదు.

ముఖ్యంగా చాలా అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఆహార, పానీయ విషయాలలో నియంత్రణలు లేవు. ప్రభుత్వపరమైన పరీక్ష విధానాలు సక్రమంగా లేక బలహీనంగా వున్నాయి. దీనివల్ల ఆయా దేశాలలో ఇష్టారాజ్యంగా ఈ సాంకేతిక ఉత్పత్తులు వాడడానికి, నిజానికి ముంచివేయడానికి అవకాశం వుంది. అభివృద్ధి చెందిన దేశాలలో సాంకేతికత ఆయా దేశాలు నియంత్రణలోనే ఉన్నాయి.

136. పై రచనలోని సారాంశమును బట్టి క్రింది వాటిలో ఏదిసరైనది?

(ఎ) జన్యుమార్పిడి పేదరికాన్ని నిర్మూలించడానికి, పర్యావరణ హానిని ఆపేదిగాను విశ్వవ్యాప్తంగా గుర్తించబడింది.

(బి) జన్యుమార్పిడి పంటలను ఉపయోగించడం ఒక్కటే ఆహార ఉత్పత్తిని పెంచి ఆహార లోటు నివారిస్తుంది.

(సి) జన్యుమార్పిడి ద్వారా జరిగే పంటలు, సాధారణ పద్ధతులలో జరిగే పంటలు కంటె అధిక ఉత్పత్తిని ఇస్తాయి.

(డి) సరైన నియంత్రణలు లేని బలహీనతను ఆసరాగా తీసుకొని, కావలిసిన ప్రామాణిక అంగీకారాలు లేకుండా విజ్ఞాన వేత్తలు క్రొత్త క్రొత్త పద్ధతులతో విపణిని ముంచెత్తుతున్నారు.

www.eenadupratibha.net

137. జన్యుమార్పిడి పంటలు ప్రపంచ ఆకలి సమస్యల పరిష్కారానికి సమాధానము కాదని రచయిత ఎందుకు భావిస్తున్నాడు.

(1)జన్యుమార్పిడి పంటల వలన దీర్ఘకాలంలో వచ్చే పరిణామాలపై ప్రజలకు ఎన్నో అనుమానాలున్నాయి. అందువల్ల ఈ పద్ధతులలో తయారైన ఉత్పత్తులను కొనరు.

(2)ప్రపంచములో ఆహార సమస్యకు కారణం ఉత్పత్తి సరిపోకపోవడం కాదు, అసమాన పంపిణీ విధానం కారణం.

(3)అనేక అభివృద్ధి చెందిన దేశాలు జన్యుమార్పిడి ఉత్పత్తులను నిషేదించాయి. ఇది తమ ఉత్పత్తులను ఇతర దేశాలలో గుమ్మరిస్తున్నాయి.

సరైనది ఏది : (ఎ) 1 మాత్రమే (బి) 2 మాత్రమే (సి) 2 మరియు 3 (డి) 1 మరియు 3

138. ఈ సంగ్రహణము ఇచ్చిన రచయితలో ఈ అభిప్రాయం ఖచ్చితంగా కనపడుతుంది.

(ఎ) ప్రపంచంలో పేదరిక నివారణకు జీవ-సాంకేతికను సాధనంగా ఉపయోగించడం అనుకూలము.

(బి) ఇప్పటి తక్షణ అవసరాల కొరకు జన్యుమార్పిడి పంటలను పండించడం కోసం దీర్ఘకాలంలో వచ్చే ప్రభావాలను పట్టించుకోకపోవడం రచయిత సంతృప్తి పరచలేకపోయినది.

(సి) అల్ప ప్రమాణాలు కలిగివున్నందున దేశాలు జీవ-సాంకేతిక పద్ధతుల ద్వారా కంటే సాంప్రదాయ పద్ధతులలో వ్యవసాయము మేలని సలహా ఇచ్చాడు.

(డి) విధాన రూపకర్తలను మౌలిక సదుపాయాలు కల్పించమని ప్రజలు కోరడము ద్వారా జన్యుమార్పిడి పంటల వలన రైతులు తమ ప్రయోజనాలను గరిష్టం చేసుకొనవచ్చు.

139. విపత్తు నిర్వహణ చట్టం 2005 దీనిని కలిగి ఉండదు:

(ఎ) ఏ విపత్తు యొక్క ముప్పునైనా తగ్గించడం (బి) విపత్తును తప్పించడం

(సి) తరలించడం మరియు సహాయక చర్యలు (డి) సామర్ధ్యాల నిర్మాణం

140. క్రింది వానిలో ప్రసార మాధ్యమ సమాచారమునకు ఉదాహరణ ఏది?

(ఎ) వార్తలు చదివే వ్యక్తి సా॥ 6గంటలు వార్తల్లో చదివే వాతావరణం సమాచారము

(బి) ఇద్దరు స్నేహితులు పిచ్చాపాటి మాట్లాడుకోవడం

(సి) విద్యార్ధులు తమ తరగతి ప్రాజెక్టు కొరకు కలిసిపనిచేయడం

(డి) రాజకీయ నాయకుడు నామ నిర్దేశసభలో ప్రసంగించడం

141. ఒక ఉపాధ్యాయుడు ప్రభావవంతముగా భోదిస్తున్నాడు ఎందుకంటే?

(ఎ) ఇతను తగిన విధంగా వివరిస్తూ తరగతిలోని విద్యార్థికి ఊహించిన అంశంపై బోధిస్తున్నాడు

(బి) విద్యార్ధులకు అర్ధమయ్యే వివరణను మళ్ళీ మళ్ళీ ఇస్తున్నాడు

(సి) ఇతను విద్యార్ధులకు విలువైన విద్యా అనుభవాలను ఇస్తున్నాడు

(డి) విద్యార్ధులు అడిగిన సందేహలన్నింటికి సరైన సమాధానాలు ఇస్తున్నాడు

www.eenadupratibha.net

142. క్రింది ఇవ్వబడిన విద్యార్థి సమూహాలలో కంప్యూటర్ అధారిత విద్యా కార్యక్రమము వల్ల అత్యధికంగా లాభపడెదెవరు

(ఎ) తక్కువ ప్రజ్ఞాన సూచి (ఐ.క్యూ) కల చిన్న సమూహము

(బి) ఆధునిక పరిజ్ఞానము కల పెద్ద సమూహము

(సి) విజాతియ ప్రజ్ఞాన సూచిలు కల సమూహాలు

(డి) పై వారందరూ

143. క్రింది వానిలో ఏ సమాచార పద్ధతి చాలా ప్రభావవంతమైనది?

(ఎ) వ్రాతపూర్వక మెటీరియల్ సమర్పించుట

(బి) సినిమా ప్రొజెక్టర్ సహా వ్రాతపూర్వక మెటీరియల్ సమర్పించుట

(సి) మల్టీమీడియా పద్ధతి (డి) నిర్దిష్టంగా చెప్పలేము

144. వ్యక్తుల మధ్య సంబంధము యొక్క మార్గము మనపై భౌతికంగా ప్రభావాన్ని చూపుతుంది. దీనికి సంబంధించి సరైనది ఏది?

(ఎ) క్షీరదాలలో మానవులు మాత్రమే తమ వృద్ధి కొరకు సంబంధాలు అవసరమవుతాయి

(బి) వాస్తవంగా మానవులకు వ్యక్తుల మధ్య సంబంధాలు అవసరము కాదు, వివిధ అధ్యయనాలు వ్యక్తి ఒంటరిగా ఎదగడమే ఇతర వ్యక్తులతో ఎదగడం కన్నా ఆరోగ్యకరం అని చెబుతున్నాయి.

(సి) వ్యక్తుల మధ్య సంబంధాలు 6 సం॥రాలు వయస్సు వచ్చేవరకు మాత్రమే అవసరము. మిగతా జీవితంలో అవసరము లేదు.

(డి) మానవుల మధ్య సంబంధాలు క్షీణించిపోతే, మనుష్యులు జబ్బు పడిపోతారు.

145. అశోకుడి శాసనాల్లో ఏది కళింగ యుద్ధం గురించి తెలియచేస్తుంది?

(ఎ) జౌగాడ శిలా శాసనం (బి) దౌలి శిలా శాసనం

(సి) రుమిన్‌డే స్తంభ శాసనం (డి) శాబాజ్‌గరి రాతి శాసనం

146. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వాణిజ్య బ్యాంకులను ఏ విషయంలో నియంత్రిస్తుంది?

(1) ఆస్తుల లిక్విడిటీ (2) బ్రాంచీల విస్తరణ

(3) బ్యాంకుల విలీనం (4) బ్యాంకుల మూసివేత

దిగువ ఇచ్చిన కోడ్‌లను వినియోగిస్తూ సరైన సమాధానాన్ని ఎంచుకోండి:

(ఎ) (1) మరియు (4) మాత్రమే (బి) (2) (3) మరియు (4) మాత్రమే

(సి) (1) (2) మరియు (3) మాత్రమే (డి) (1) (2) (3) మరియు (4)

www.eenadupratibha.net

147. వాస్తవ స్థూల దేశీయు ఉత్పత్తికి నామమాత్ర స్థూల దేశియ ఉత్పత్తికి మధ్య తేడా ఏమిటి?

(1) వాస్తవ స్థూల దేశీయ ఉత్పత్తి విలువలు ద్రవ్యోల్బణం కొరకు సర్దుకుంటాము. కాని నామమాత్ర స్థూల దేశీయ ఉత్పత్తి విలువలు అలా కావు.

(2) నామ మాత్ర స్థూల దేశీయ ఉత్పత్తి విలువ సాధారణంగా వాస్తవ స్థూల దేశీయ ఉత్పత్తి విలువ కన్నా ఎక్కువ వుంటుంది.

(3) వాస్తవ దేశీయ స్థూల ఉత్పత్తి విలువ ప్రాతిపదికత సంవత్సర ధరలలో వుంటుంది. కాని నామమాత్ర స్థూల దేశీయ ఉత్పత్తి విలువ ప్రస్తుత సంవత్సర ధరలలో వుంటుంది.

క్రింది వాటిలో సరైన సమాధానము ఎంపిక చేయండి?

(ఎ) 1 మరియు 3 మాత్రమే (బి) 2మరియు 3మాత్రమే

(సి) 1 మరియు 2 మాత్రమే (డి) 1,2 మరియు 3

148. స్థానికంగా నీలగిరి ఐ బెక్స్‌గా అనుకొనే నీలగిరిధార్ ఏ రాష్ట్రాలలో వుంది?

(1) కర్ణాటక (2) తమిళనాడు (3)కేరళ

సరైన దానిని ఎంపిక చేయండి?

(ఎ) 1 మాత్రమే (బి) 1 మరియు 2 మాత్రమే (సి) 2 మరియు 3 (డి) 1,2, మరియు 3

149. కార్పోరేట్ సామాజిక బాధ్యత గూర్చిన క్రింది సమీకరణాలను పరిగణించండి:

(1) కార్పోరేట్ సామాజిక బాధ్యత అనే భావన ఇచ్చి పుచ్చుకునే సిద్ధాంతముపై ప్రతిష్ఠించారు

(2) కార్పోరేట్ సామాజిక బాధ్యత నిబంధనలు భారతీయ కంపెనీలకు మాత్రమే వర్తిస్తాయి. విదేశీ కంపెనీ కార్యాలయాలకు భారతదేశంలో వాటి శాఖలకు వర్తించవు.

(3) కంపెనీలు తమకు నచ్చిన విధంగా కార్యక్రమాలను చేపట్టే వెసులుబాటును సామాజిక బాధ్యత విధానం అనుమతిచ్చింది.

(ఎ) 1,2 (బి) 2,3 (సి) 1,3 (డి) 1,2,3

150. టుండ్రాస్‌లో రవాణాకు ఉపయోగించే సాధనం :

(ఎ) ఒంటె (బి) గాడిదలు (సి) స్లెడ్జ్ (డి) గుర్రం

www.eenadupratibha.net

# NTR VIDYONNATHI -2017 SET-2 ( E.M & T.M )

## FINAL KEY

| Q No | Answer |
|---|---|
| 1 | B |
| 2 | B |
| 3 | C |
| 4 | C |
| 5 | A |
| 6 | D |
| 7 | B |
| 8 | D |
| 9 | D |
| 10 | B |
| 11 | A |
| 12 | C |
| 13 | D |
| 14 | D |
| 15 | D |
| 16 | A |
| 17 | B |
| 18 | C |
| 19 | C |
| 20 | A |
| 21 | C |
| 22 | A |
| 23 | B |
| 24 | C |
| 25 | D |
| 26 | B |
| 27 | D |
| 28 | A |
| 29 | B |
| 30 | B |
| 31 | C |
| 32 | B |
| 33 | A |
| 34 | C |
| 35 | D |
| 36 | C |
| 37 | D |
| 38 | B |
| 39 | B |
| 40 | D |

| Q No | Answer |
|---|---|
| 41 | B |
| 42 | D |
| 43 | A |
| 44 | C |
| 45 | B |
| 46 | C |
| 47 | A |
| 48 | D |
| 49 | C |
| 50 | B |
| 51 | D |
| 52 | A |
| 53 | D |
| 54 | A |
| 55 | A |
| 56 | C |
| 57 | C |
| 58 | D |
| 59 | D |
| 60 | B |
| 61 | C |
| 62 | D |
| 63 | D |
| 64 | A |
| 65 | C |
| 66 | B |
| 67 | D |
| 68 | A |
| 69 | C |
| 70 | C |
| 71 | C |
| 72 | B |
| 73 | D |
| 74 | B |
| 75 | B |
| 76 | C |
| 77 | D |
| 78 | B |
| 79 | A |
| 80 | C |

| Q No | Answer |
|---|---|
| 81 | D |
| 82 | C |
| 83 | A |
| 84 | C |
| 85 | D |
| 86 | D |
| 87 | B |
| 88 | D |
| 89 | D |
| 90 | B |
| 91 | A |
| 92 | A |
| 93 | A |
| 94 | C |
| 95 | A |
| 96 | B |
| 97 | B |
| 98 | D |
| 99 | B |
| 100 | C |
| 101 | D |
| 102 | B |
| 103 | C |
| 104 | B |
| 105 | B |
| 106 | D |
| 107 | A |
| 108 | C |
| 109 | C |
| 110 | B |
| 111 | C |
| 112 | C |
| 113 | D |
| 114 | A |
| 115 | B |
| 116 | D |
| 117 | A |
| 118 | B |
| 119 | A |
| 120 | C |

| Q No | Answer |
|---|---|
| 121 | C |
| 122 | C |
| 123 | B |
| 124 | D |
| 125 | B |
| 126 | C |
| 127 | A |
| 128 | B |
| 129 | B |
| 130 | A |
| 131 | B |
| 132 | B |
| 133 | C |
| 134 | A,B,C,D |
| 135 | C |
| 136 | A |
| 137 | B |
| 138 | B |
| 139 | B |
| 140 | A |
| 141 | C |
| 142 | D |
| 143 | C |
| 144 | D |
| 145 | B |
| 146 | D |
| 147 | D |
| 148 | C |
| 149 | C |
| 150 | C |

www.eenadupratibha.net